ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ, ఎల్లారెడ్డి, భిక్కనూరు మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9963891967

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం, ఏప్రిల్ 4, 2026 | పేజీలు: 6

## ఇకా ఆన్‌లైన్‌లోనే

# ఇసుక బుకింగ్

### మ్యానువల్ విధానానికి స్వస్తి.



**నాగిరెడ్డిపేట్, ఏప్రిల్3(ప్రజాజ్యోతి)** ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే ఇసుక బుకింగ్ విధానం ప్రవేశ పెట్టిందని నాగిరెడ్డిపేట్ తహశీల్దార్ రాజేశ్వర్ తెలిపారు. ఇసుక ఆన్‌లైన్ ప్రక్రియలో భాగంగా మన ఇసుక వాహనం యాప్ ద్వారా ఆన్‌లైన్ విధానాన్ని ప్రభుత్వం పెట్టిందని, ఈ విధానం ద్వారా వినియోగదారులకు ఇసుక సరఫరాను మరింత పారదర్శకంగా మార్చడమే కాకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ఇసుకను పొందేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. దీనివల్ల భవన నిర్మాణ రంగంలో ఇసుక కొరత

## గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై

# సీపీ పర్యవేక్షణ



## జిల్లాల సరిహద్దుల్లో

# పులి సంచారం

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 3 (ప్రజాజ్యోతి)** నిజామాబాద్--కామారెడ్డి--సిరిసిల్ల జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లో పులి సంచారం కనిపిస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిరికొండ రేంజ్ ఫారెస్ట్ అధికారి కె. నర్సింగ్ రావు హెచ్చరించారు.






# మండుతున్న ఎండలు

### -ఏప్రిల్‌లోనే భగభగ- జాగ్రత్తలే రక్షణ కవచం

**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 3 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఎండలు మెండుగా ఉన్నాయి ఏప్రిల్ నెల మొదలయ్యిందంటే చాలు... ఎండలు ఉగ్రరూపం దాల్చుతున్నాయి. ఉదయం 9 గంటలు దాటక ముందే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండగా, మధ్యాహ్నం సమయానికి రోడ్లు ఎండతో ఉక్కిరిబిక్కిరి



# ఇకా ఆన్‌లైన్‌లోనే ఇసుక బుకింగ్

తీరదమే కాకుండా, అక్రమ రవాణా అరికట్టవచ్చున్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఈ యాప్‌లో ప్రత్యేక ఆప్షన్ ఇచ్చిందని తెలిపారు..ఇసుక అవసరం ఉన్నవారు మొబైల్‌లో మన ఇసుక వాహనం యాప్ డౌన్లోడ్ చేసుకుని బుక్ చేసుకోవాలని పేర్కొన్నారు.స్మార్ట్ ఫోన్లు లేనివారు దగ్గరలోని మీ సేవా లేదా ఆన్లైన్ కేంద్రాలకు సంప్రదించి బుక్ చేసుకోవాలన్నారు. కావున మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు ఎవరైనా అవసరం ఉంటే ఆన్లైన్ బుక్ చేసుకోవాలని కోరారు.వెబ్సైట్లో దరఖాస్తు చేసుకుని ప్రభుత్వం నిర్దేశించిన రుసుం చెల్లించిన వారికి అనుమతులు జారీ చేస్తారు.మండలాలు, గ్రామాల వారీగా ఎన్ని కూపన్లు జారీ అయ్యాయి,ఎన్ని ట్రాక్టర్ల ఇసుక తరలుతుందనే దానిపై అధికారులు ప్రత్యేక నిఘా ఉంచనున్నట్లు తెలిపారు.

మ్యానువల్ విధానానికి స్వస్తి.

ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఇసుక అందిస్తోంది.సమీప వాగులు,మానేరు తదితర ప్రాంతాల నుంచి గృహ నిర్మాణదారులు ఉచితంగా తీసుకెళ్ళొచ్చు.మీసేవ నుంచి నగదు చెల్లింపునకు సంబంధించిన ప్రింటౌట్ సంబంధించిన తహశీల్దార్ కార్యాలయానికి వెళ్తారు.వాటిని తహశీల్దార్ ధృవీకరించి అనంతరం ఆర్ఐలు బుకింగ్ కూపన్లు జారీ చేస్తారు.వాటి ద్వారా ట్రాక్టర్ యజమానులు ఇసుక తరలించాల్సి ఉంటుంది.

## గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై
# సీపీ పర్యవేక్షణ





నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, (ప్రజాజ్యోతి)
రాబోయే 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లపై నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నవీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తుంగిని పుష్కర ఘాట్లను ఆయన శుక్రవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించాలని అధికారులకు కమిషనర్ సూచించారు. ముఖ్యంగా ఘాట్ల నిర్మాణం, మహిళలకు ప్రత్యేకంగా దుస్తులు మార్చుకునే గదుల ఏర్పాటు, రాకపోకల రహదారుల అభివృద్ధి, పార్కింగ్ సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.

అదేవిధంగా, పుష్కరాల సమయంలో నీటిలో ప్రమాదాలు జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని, బందోబస్తు ఏర్పాట్లు సమర్థంగా ఉండేలా చూడాలని సూచించారు. గత పుష్కరాల్లో ఎదురైన లోటుపాట్లపై గ్రామస్తులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.
భక్తులకు ఎటువంటి పార్కింగ్ సమస్యలు లేకుండా, రాకపోకలు సజావుగా సాగేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, నవీపేట్ ఎస్ఐ శ్రీకాంత్, తుంగిని సర్పంచ్ కాంతారావ్, ఉపసర్పంచ్ భూమేష్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

రాజంపేట ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి)

రాజంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి లాభపడాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం కార్యదర్శి వెంకటేశ్వర్ శర్మ, స్థానిక రైతులు శ్రీరామ్ సురేష్, నాయిని స్వామి, చింతల సుదర్శన్, జోగిపేట భాస్కర్ రెడ్డి, బూస సింహం, బెస్త చంద్రం, నర్సింలు, రాము, సహకార సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## మండుతున్న ఎండలు



అవుతున్నాయి. జిల్లాలో ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.
గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత తీవ్రమైంది. కూలీలు, రైతులు వంటి శారీరక శ్రమ చేసే వారు ఎండలో పనిచేయాల్సి రావడంతో అలసట, దాహం, తలనొప్పి వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. పట్టణాల్లో కూడా పరిస్థితి భిన్నంగా లేదు. ముఖ్యంగా మధ్యాహ్నం సమయంలో రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి.
వైద్య నిపుణులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. తీవ్ర ఎండల వల్ల 'హీట్ స్ట్రోక్' ప్రమాదం పెరుగుతుందని, చిన్న పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎక్కువగా నీరు తాగడం, బయటకు వెళ్లేటప్పుడు తలకు కప్పు లేదా గొడుగు ఉపయోగించడం, మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల మధ్య అవసరం లేకుండా బయటకు వెళ్లకపోవడం వంటి సూచనలు చేస్తున్నారు.
అదే విధంగా మజ్జిగ, కొబ్బరి నీరు, పండ్ల రసాలు వంటి ద్రవాలు తీసుకోవడం ద్వారా శరీరాన్ని చల్లగా ఉంచుకోవచ్చని చెబుతున్నారు. ఎండలో ఎక్కువసేపు తిరగడం, డీహైడ్రేషన్‌కు దారితీసే అలవాట్లను నివారించాలని సూచిస్తున్నారు.
ఇక ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, గ్రామాల్లో ట్యాంకర్లు ఏర్పాటు చేయడం, ఆరోగ్య కేంద్రాల్లో ప్రత్యేక వైద్య సదుపాయాలు కల్పించడం వంటి చర్యలు చేపడుతోంది.మొత్తానికి ఏప్రిల్ ఎండలు ప్రజలకు సవాల్‌గా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో జాగ్రత్తలు పాటిస్తేనే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఎండ తీవ్రతను తక్కువగా అంచనా వేయకుండా, ముందు జాగ్రత్తలే మేలు అని వైద్యులు సూచిస్తున్నారు.

## జిల్లాల సరిహద్దుల్లో పులి సంచారం

అటవీ ప్రాంతాలకు ఆనుకుని ఉన్న గ్రామాల ప్రజలు రాత్రివేళల్లో పొలాల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే పొలాల చుట్టూ కరెంటు తీగలు ఏర్పాటు చేయకూడదని స్పష్టం చేశారు. ఆవులు, బర్రెలు, మేకలు వంటి పశువులను అడవిలోకి తోలకుండా జాగ్రత్తగా సంరక్షించుకోవాలని సూచించారు.
పులి సంచారం జినిగాల, వీర్నపల్లి, భీమ్‌నగర్, గరిగేపాటి ప్రాంతాల్లో కనిపిస్తున్నదని తెలిపారు. పులి ఎప్పుడు, ఎక్కడికి సంచరిస్తుందో తెలియని పరిస్థితి ఉండటంతో గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.
ఏదైనా పశువును పులి దాడి చేసి చంపినట్లయితే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. బాధితులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందజేస్తామని తెలిపారు.
పులి సంచారం గురించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే ఫారెస్ట్ అధికారులకు తెలియజేయాలని, అపోహలు నమ్మకుండా జాగ్రత్తగా ఉండాలని సిరికొండ రేంజ్ అధికారి కె నర్సింగరావు కోరారు.



# ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత

## – ఎమ్మెల్సీ అంజిరెడ్డి ని కలిసిన గ్రామ సర్పంచ్ ఊమర్



**సదాశివనగర్, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి)**
ఎమ్మెల్సీ అంజిరెడ్డి నీ కలిసిన ధర్మారావు పేట్ గ్రామ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి గ్రామానికి సంబంధించిన ప్రాథమిక పాఠశాల పలు అత్యవసర మరియు దీర్ఘకాలిక సమస్యలను సమగ్రంగా వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. గ్రామ ప్రజల తరఫున సర్పంచ్ ఉమర్. వినతిపత్రంలో విద్య, తాగునీరు, మౌలిక వసతులు, బాలల సంక్షేమం వంటి కీలక అంశాలను ప్రస్తావిస్తూ తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని వివరించారు. తగిన సంఖ్యలో బోధనా సిబ్బంది లేకపోవడం వల్ల విద్యార్థుల చదువుపై ప్రతికూల ప్రభావం పడుతున్నదని తెలిపారు. ఒక్కో ఉపాధ్యాయుడు పలువురు తరగతులకు బోధించాల్సిన పరిస్థితి నెలకొనడంతో విద్యా ప్రమాణాలు దిగజారుతున్నాయనీఈ సమస్యను అత్యవసరంగా పరిగణించి ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ఎమ్మెల్సీ నీ అభ్యర్థించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఇది అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని స్పష్టం చేశారు.

అదేవిధంగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న అంగన్వాడీ భవనం చాలా కాలంగా అసంపూర్తిగా ఉందని వ్యక్తం చేశారు. ఈ కారణంగా చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రం సక్రమంగా పనిచేయడానికి భవన నిర్మాణం అత్యవసరమని పేర్కొంటూ, వెంటనే పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో తాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రమవుతున్నదని వివరించారు. ముఖ్యంగా వేసవి కాలంలో నీటి కొరత మరింత పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం రెండు కొత్త బోర్లను మంజూరు చేయాలని, అవసరమైతే పాత బోర్ల మరమ్మతులు కూడా చేపట్టాలని కోరారు. శుద్ధమైన తాగునీరు అందించడం ప్రభుత్వ బాధ్యతగా పేర్కొన్నారు. ఇంకా గ్రామంలోని పలు ప్రాంతాల్లో రాత్రి వేళల్లో సరైన వీధి దీపాల లేమి కారణంగా ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. మహిళలు, వృద్ధులు, విద్యార్థులు రాత్రివేళల్లో బయటికి రావడానికి ఇబ్బంది పడుతున్నారని పేర్కొంటూ ప్రజల భద్రత దృష్ట్యా నాలుగు ఐమాక్స్ ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ గారిని అభ్యర్థించారు. దీని ద్వారా గ్రామంలో భద్రతా వాతావరణం మెరుగుపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అదనంగా గ్రామంలోని రహదారుల పరిస్థితి, డ్రైనేజీ సమస్యలు, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాలను కూడా ఎమ్మెల్సీ కి వివరించారు. వర్షాకాలంలో రోడ్లు దెబ్బతినడం, కాలువలు మూసుకుపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక నిధులు కేటాయించి పనులు చేపట్టాలని కోరారు. గ్రామ ప్రతినిధుల వినతిని శ్రద్ధగా ఆలకించిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి. సమస్యల తీవ్రతను అర్థం చేసుకుని సానుకూలంగా స్పందించారు. వెంటనే సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా విద్య, తాగునీరు, అంగన్వాడీ నిర్మాణం వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి పట్ల తమ కట్టుబాటును మరోసారి తెలియజేసిన ఎమ్మెల్సీ గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే గ్రామ సమస్యలు పరిష్కారం అవుతాయని, గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రతినిధులు, యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు మరియు వివిధ వర్గాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు. మొత్తం కార్యక్రమం గ్రామాభివృద్ధి దిశగా ఒక కీలక ముందడుగుగా నిలిచి, ప్రజల్లో నూతన ఆశలు రేకెత్తించింది.

# మొక్కజొన్నపై రైతు క్షేత్ర ప్రదర్శన

### -విన్నర్ గోల్డ్ ఎన్ఎంహెచ్ - 8413 వెంకట్రాం వ్యవసాయ క్షేత్రంలో రైతులతో క్షేత్ర ప్రదర్శన

### --రైతు సేవలో 50 సంవత్సరాలు పూర్తి

### మొక్కజొన్న విన్నర్ గోల్డ్

**సదాశివనగర్, ఏప్రిల్ 03(ప్రజాజ్యోతి)**
సదాశివనగర్ మండలంలోని యాచారం గ్రామంలో నూజివీడు కంపెనీ వారి ఆధ్వర్యంలో మొక్కజొన్న విన్నర్ గోల్డ్ ఎన్ఎంహెచ్ - 8413 అనే రకన్ని గ్రామానికి చెందిన వెంకట్రామ్ వ్యవసాయ క్షేత్రంలో రైతులతో క్షేత్ర ప్రదర్శన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ నిజామాబాద్ ఏరియా మేనేజర్ రంజిత్ రెడ్డి. మాట్లాడుతూ నూజివీడు సీడ్స్ రైతు సేవలో 50 సంవత్సరాలు పూర్తి చేసుకుందని తెలిపారు. విన్నర్ గోల్డ్ మొక్కజొన్న వంగడం మిగతా రకరకాల కంటే అధిక దిగుబడి వస్తుందని ఇందులో వేరు వ్యవస్థ దృడంగా ఉండి గింజ బరువు ఉంటుంది ఆయన తెలియజేశారు. అలాగే నూజివీడు సీడ్స్ వారీ విత్తనాలు రైతుకు మంచి లాభాన్ని చెకురుస్తయాని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ





గ్రామాల నుండి పెద్ద ఎత్తున రైతులు వచ్చి క్షేత్ర ప్రదర్శన కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ రైతు క్షేత్ర ప్రదర్శన కార్యక్రమంలో కంపనీ ప్రతినిధి రాజేంద్రప్రసాద్. సంతోష్ లు స్థానిక డీలర్ ప్రేమ్ధాస్. రైతులు తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రంని ప్రారంభిచిన మాజీ ఎంపీపీ

**మాచారెడ్డి ఏప్రిల్ 03. (ప్రజా జ్యోతి)**
మాచారెడ్డి మండల కేంద్రం గజ్యానాయక్ తండా చౌరస్తాలో చలివేంద్రం ని ప్రారంభించిన మాచారెడ్డి మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావుల వినోద -ప్రభాకర్,అలీ,మాజీ కౌన్సిలర్ రాంమోహన్, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాఘవపూర్ శివారులో గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పద మృతి



**కామారెడ్డి రూరల్ 3 ఏప్రిల్ ప్రజా జ్యోతి**
కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామ శివారులో గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన కలకలం రేపింది. రోడ్డు పక్కన ఒక వ్యక్తి మృతదేహం పడి ఉందన్న సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి వివరాలు ఏవీ వెంటనే తెలియరాకపోవడంతో, పోలీసులు అతని ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. మృతుడి కుడి చేతిపై "వి. చరణ్" అనే పచ్చబొట్టు ఉన్నట్లు గుర్తించారు. అతని ఆచూకీ తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. మృతుడి చొక్కా పూర్తిగా రక్తంతో తడిసిపోయి ఉండటంతో, ఇది హత్య కావచ్చని స్థానికుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ప్రమాదమా లేక హత్యా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.
మృతుడి గుర్తింపు లభించిన తరువాతే ఘటనపై పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.

## హనుమాన్ శోభాయాత్ర లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 03. (ప్రజాజ్యోతి)**
విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన శోబాయాత్ర శోభయమానంగా, కోలాహలంగా,రామ నామంతో,భక్తిశ్రద్ధలతో సాగిన ఈ యాత్రలో ఉత్సాహంగా పాల్గొన్న చైర్ పర్సన్ అనంతరం జరిగిన సభ వేడుకలో మాట్లాడుతూ హనుమంతుడి లో ఉన్న రామ భక్తిని స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో భక్తి శ్రద్ధలతో ముందుకెళ్లాలని, ఎంతటి జటిలమైన సమస్యను అయినా హనుమంతుడి స్ఫూర్తితో విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్ పి పట్టణ అధ్యక్షుడు పట్నం రమేష్,ప్రభు,కౌన్సిలర్లు, విహేచ్ పి సభ్యులు, బజరంగ్ దళ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండగకి ఆహ్వానం

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 3**
మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ కు దోమకొండ వనదుర్గ పెద్దమ్మ బోనాల వార్షికోత్సవానికి ఆహ్వాన పత్రిక అందచేసిన ముదిరాజ్ సంఘం సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దమ్మ బోనాల వార్షికోత్సవానికి తప్పనిసరిగా హాజరుకావాలని తెలియజేశారు.



# ఎమ్మెల్యేకు కాలేజీ భూముల విషయంపై బహిరంగ లేఖ

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 3**

ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి ఎమ్మెల్యే కామారెడ్డి ఎన్ ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్ శుక్రవారం బహిరంగలేఖ విడుదల చేశారు. లేఖలని సారాంశం గత కొంతకాలంగా కామారెడ్డి లో జరుగుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూములు అన్యక్రాంతానికి సంబంధించిన విషయంలో ప్రతికాముఖంగా, మరియు ప్రజాముకంగా అనేక వాదోపవాదాలు జరిగిన విషయాలు తెలిసింది. చివరిగా 23 ఫిబ్రవరి 2026 నాడు తమరు నన్ను జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూములలో జరిగిన అవకతవకలపై ఆధారాలతో వస్తే, నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా సమర్పిస్తానని చెప్పి , నా వద్ద ఉన్న ఆధారాలను పరిశీలించకుండానే మీరు మొత్తం కళాశాల భూములకు సంబంధించిన ఆర్టిఐ దరఖాస్తును కలెక్టర్ కార్యాలయంలో సమర్పించి వెళ్ళినారు.?నా పరిశీలనలో అరోరా ఇంజనీరింగ్ కళాశాలకు సంబంధించిన విస్తుపోయే నిజాలు బయటపడటం జరిగింది. కామారెడ్డి పట్టణంలోని డిగ్రీ కళాశాల భూముల విషయంలో వెలుగులోకి వస్తున్న అంశాలు ప్రజల్లో తీవ్ర అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. ఈ వ్యవహారంపై మీరు తప్పనిసరిగా సమాధానం చెప్పాల్సిన బాధ్యత కలిగి ఉన్నారు.మీరు కమిటీ సభ్యుడిగా ఉండటం, మీ తండ్రి కేపీ రాజా రెడ్డిప్రధాన కార్యదర్శిగా పనిచేయడం, ఆనాడు భూదస్త్రాలు మీ వద్దనే ఉండటం ఇవి మీ బాధ్యతను మరింత పెంచుతున్నాయి.ప్రభుత్వ డిగ్రీ కళాశాల పేరిట సేకరించిన భూములను వివిధ సంస్థలకు కేటాయించింది మీ కమిటీయే కదా మీరు కేటాయించిన భూములకు సంబంధించి తిరిగి ఆర్టిఐ అప్లికే అప్లికేషన్ ద్వారా సమాచారాన్ని కోరడం హాస్యాస్పదంగా ఉంది.

**లేఖలో పేర్కొన్న ప్రధాన ఆరోపణలు**

డిగ్రీ కళాశాలకు సంబంధించిన సుమారు 26 ఎకరాల భూమి విషయంలో లీజు, తనఖా వివరాలు పరస్పరం భిన్నంగా ఉండటం,కామారెడ్డి కాలేజ్ ఎడ్యుకేషన్ సొసైటీ వారు కర్షక్ విద్యా పరిషత్ ,(అరోరా) ఇంజనీరింగ్ కాలేజ్ కు ఇచ్చిన లీజ్ డీడ్‌లో ఉన్న సర్వే నంబర్లు (194, 193/2, 196, 197, 185) విస్తీర్ణం 26 ఎకరాలు. మరియు ఖజా బ్యాంక్‌లో అరోరా ఇంజనీరింగ్ కాలేజ్ వారు తనఖా పెట్టిన సర్వే నంబర్లు (201/3, 182/1, 201/5, 203/2, 179) విస్తీర్ణం 26 ఎకరాల 15 గుంటలు ,పూర్తిగా వేరుగా ఉండటం.2015, ఖజా విచారణ నివేదికలో ఉన్న అరోరా ఇంజనీరింగ్ కాలేజ్ ,సర్వే నంబర్లు (195, 192, 184, 190/3, 196) విస్తీర్ణం 26 ఎకరాల 6 గుంటలు కూడా పై వివరాలతో సరిపోకపోవడముదు విభాగాల్లో మూడు రకాల భూమి వివరాలు ఉండటం డిగ్రీ కళాశాల ఆస్తులు, భూములు అన్యక్రాంతం జరిగినట్టు స్పష్టంగా కనిపిస్తోంది.ఈ మూడు నివేదికలు వేరువేరుగా చూస్తే కళాశాల భూములు 78 ఎకరాల 21 గుంటలు భూమి అరోరా ఇంజనీరింగ్ కాలేజీల పేరు మీద వివాదాస్పదంగా మారింది .ఈ భూముల లీజు మరియు తనఖా ప్రక్రియకు సంబంధించి జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించలేదని ఐజసర్వే నివేదిక ద్వారా తెలుస్తుంది.



**ఎమ్మెల్యే కి మా డిమాండ్లు**

అరోరా ఇంజనీరింగ్ కాలేజీకి కేటాయిం చిన భూముల అసలు సర్వే నంబర్లు, విస్తీర్ణంపై పూర్తి వివరాలు వెల్లడించాలి.లీజు ఒప్పందం మరియు బ్యాంక్ తనఖా పత్రాలను ప్రజలకు బహిర్గతం చేయాలి.2015, ఖజా విచారణపై స్పష్టమైన వివరణ ఇవ్వాలి.ఇందులో అవినీతి జరిగిందని ప్రజలు భావిస్తున్నారు,ఈ మొత్తం వ్యవహారాన్ని పరిశీలిస్తే, అరోరా ఇంజనీరింగ్ కాలేజీ ప్రయోజనాలను కాపాడేందుకు ప్రయత్నాలు జరిగినట్టుగా అనుమానాలు బలపడుతున్నాయి. ఇందులో అవినీతి జరిగినట్టే ప్రజల్లో అభిప్రాయం ఏర్పడుతోంది.మీరు వెంటనే స్పందించి నిజాలు వెల్లడించాలి. లేకపోతే ప్రజల ముందు మీ పాత్రపై తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతాయి.

# అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బత్తుల నారాయణ





**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 3**

కామారెడ్డి అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. ఈ ఎన్నికలలో అధ్యక్షుడిగా బత్తుల నారాయణ, ప్రధాన కార్యదర్శిగా బందారు సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా రాజు, సంయుక్త కార్యదర్శిగా భార్గవ్ చంద్ర భోపాల్, కోశాధికారిగా విఠల్ రావు, లైబ్రరీ సెక్రటరీగా దేవేందర్ గౌడ్, క్రీడల కార్యదర్శిగా యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులకు పోటీ ఉండటంతో ఆరుగురు పోటీలో నిలువగా వీరికి ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో గంగరాజు, సంజీత్, షేక్ ఇర్ఫాన్ హుస్సేన్ గెలుపొందారు. ఈ కార్యవర్గం ఏడాది పాటు కొనసాగుతుందని, బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ సూచనల మేరకు ప్రతి ఏడాది ఎన్నికలు నిర్వహిస్తామని ఎన్నికల అధికారి అమృతరావు వైద్య తెలిపారు. ఈ కార్యవర్గం 2027 ఏప్రిల్ వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు

# బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవం

**రామారెడ్డి ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండలం పోసాని పేట్ గ్రామంలో బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా పోచమ్మ బోనాలు తీసి గ్రామంలోని వివిధ ఆలయాలకు బోనాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కురుమ కుల సంఘ సభ్యులు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



# ఐకేపీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**గాంధారి, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని చద్మల్ తండాలో యాసంగి వడ్ల కొనుగోలు ప్రక్రియ శుక్రవారం అధికారికంగా ప్రారంభమైంది. ఐకేపీ ద్వాక్రా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ బస్సి దేవి సింగ్, ఉప సర్పంచ్ అంగోత్ ప్రవీణ్ నాయక్, ద్వాక్రా సంఘం అధ్యక్షురాలు మాలి సేవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోకుండా, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.ధాన్యం సేకరణ ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, తూకంలో ఎటువంటి వ్యత్యాసాలు లేకుండా చూడాలని ఐకేపీ ప్రతినిధులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు మాళి సేవ్-నారాయణ,



వి.ఓ పద్మ, సీఏ భాస్కర్, సీసీ గొర్రె రాములు పాల్గొన్నారు. అలాగే చేద్మల్ సర్పంచ్ రాష్ట్ర బాయి, కారోబార్ దౌలత్ రామ్, మంజ రమేష్, మాళి సరిచంద్, ఛత్రియ, పందరి, మాలి నారాయణ, శ్రీకాంత్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కుల భేదాలు లేని హిందూ సమాజమే లక్ష్యం

## గాంధారిలో ఘనంగా హిందూ సమ్మేళనం

గాంధారి, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి)



కుల వివక్షలేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా హిందువులంతా ఏకమై ముందుకు సాగాలని వక్తలు పిలుపునిచ్చారు. గాంధారి మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన 'హిందూ సమ్మేళనం' కార్యక్రమం ఘనంగా జరిగింది. ధర్మ పరిరక్షణ, సామాజిక సమరసత ప్రధాన అంశాలుగా ఈ సదస్సు కొనసాగగా, వందలాది మంది భక్తులు, హిందూ ధర్మాభిమానులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ శ్రీ శ్రీ సోమయప్ప సద్గురు స్వామీజీ మాట్లాడుతూ సమాజంలో ఉన్న అంటరానితనాన్ని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. కులాలకు అతీతంగా హిందువులంతా ఒక్కటే అనే భావనతో ముందుకు సాగాలని సూచించారు. వేగంగా మారుతున్న కాలంలో సనాతన జీవన విలువలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా పేర్కొన్నారు.మరో వక్త ప్రొఫెసర్ డాక్టర్ రామ్ సింగ్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తిలో దైవభక్తి పెంపొందాలని, హిందూ సంప్రదాయాలను కచ్చితంగా పాటించాలని కోరారు. కుటుంబ వ్యవస్థలో మాతృమూర్తుల పాత్ర ఎంతో ముఖ్యమని, హిందూ ధర్మంలో తల్లికి ఉన్న గౌరవ స్థానాన్ని ఆయన వివరించారు.ఆర్ఎస్ఎస్ ఇందు విభాగ్ కార్యవాహ రాజులవర్ దిగంబర్ మాట్లాడుతూ భారతదేశ ప్రాచీన సంస్కృతిని దెబ్బతీయడానికి చరిత్రలో ఎన్నో ప్రయత్నాలు జరిగినప్పటికీ, ఈ దేశ ఆత్మను ఎవరూ మార్చలేకపోయారని అన్నారు. దేశ రక్షణలో హిందువుల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ప్రారంభంలో నిర్వహించిన భారీ ద్విచక్ర వాహనాల ర్యాలీ ఆకట్టుకుంది. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు, మహిళల భక్తి గీతాలాపన సమ్మేళనానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగకుండ ముందస్తు గాంధారి ఎస్. ఐ ఆంజనేయులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రావు సాహెబ్ రావు, భాస్కర్ గౌడ్, సిద్ధి రాములు, కృష్ణ గౌడ్, శంకర్ రావు, దిలీప్ రావు, రవీందర్ గౌడ్, లక్ష్మణరావు, రాజు, భూపతిలతో పాటు వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# పేట్ సంగంలో హోరాహోరీగా కుస్తీ పోటీలు





## విజేతలకు వెండి కడియాలు అందజేసిన ఎస్. ఐ ఆంజనేయులు

**గాంధారి, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని పేట్ సంగం గ్రామంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహించరు . ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం నిర్వహించిన రెండో దశ కుస్తీ పోటీలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.మల్లయోధుల మధ్య జరిగిన పోటీలు ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగాయి. స్థానికులతో పాటు పరిసర ప్రాంతాల నుండి కాకుండ మహారాష్ట్ర నుండి భారీ సంఖ్యలో కుస్తీ పోటీదారులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. గ్రామస్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు క్రమశిక్షణతో పోటీలను విజయవంతంగా నిర్వహించారు.విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు ప్రకటించగా, పోటీదారుల్లో మరింత ఉత్సాహం నెలకొంది. నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం విజేతలకు ఈ విధంగా వెండి కడియాలు బహుకరించరు.చివరి కుస్తీ రెండు విజేతలకు రెండు తులాల వెండి కడియం అందజేసినట్లు తెలిపారు. ముందస్తుగా గాంధారి ఎస్. ఐ ఆంజనేయులు ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది పటిష్ట ఏర్పాటు చేశారు.గ్రామస్తుల కేరింతలు, ఈలల మధ్య మల్లయోధులు ఒకరినొకరు ఢీకొంటూ పోటీలు సాగించగా, గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ కత్తూరి శ్రీనివాస్, పేట్ సంగం సర్పంచ్ పూర్వంతి నిర్మల, గుడి వెనుక తండా సర్పంచ్ రవి, ఉప సర్పంచ్ వెంకట్రాం, రామగౌడ్, నాయకులు సంగయ్య, గంగాధర్, భాను, మాణిక్ రావు, గబ్బర్, తరుణ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఇస్రోజీవాడిలో దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు

**కామారెడ్డి రూరల్ 3 ఏప్రిల్ ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం మొత్తం దేశభక్తి, పోరాట స్ఫూర్తి, ఐక్యతకు ప్రతీకగా మారింది. గ్రామ ప్రజలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

జయంతి వేడుకల ప్రారంభంలో దొడ్డి కొమరయ్య చిత్రపటాన్ని పూలతో అలంకరించి, ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రెండు నిమిషాల మౌనం పాటించి ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, దొడ్డి కొమరయ్య తెలంగాణ రైతాంగ ఉద్యమంలో చేసిన సేవలను వివరించారు. రైతుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన ఆయన త్యాగం ఎప్పటికీ మరువలేనిదని, ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు ముఖ్య పాత్ర పోషించారు. సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి, దొడ్డి కొమరయ్య గారి ఆశయాలను ప్రజలకు గుర్తు చేశారు. కురుమ సంఘ నాయకులు మాట్లాడుతూ సమాజంలో ఐక్యత, హక్కుల కోసం పోరాటం చేయాలనే స్ఫూర్తిని అందించడంలో ఇలాంటి జయంతి వేడుకలు ఎంతో ముఖ్యమని తెలిపారు.వేడుకలలో భాగంగా గ్రామ వీధుల గుండా శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ శోభాయాత్రలో యువకులు జెండాలు పట్టుకుని నినాదాలు చేస్తూ పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి పాల్గొనడం ద్వారా కార్యక్రమానికి మరింత శోభ చేకూరింది. డప్పులు, తాళాలు మోగిస్తూ నిర్వహించిన ఈ ఊరేగింపు గ్రామ ప్రజలను ఆకట్టుకుంది.



కార్యక్రమంలో పలువురు వక్తలు దొడ్డి కొమరయ్య జీవితం, పోరాట స్ఫూర్తి గురించి వివరించారు. నేటి తరానికి ఆయన జీవితం ఒక ఆదర్శంగా నిలుస్తుందని, యువత సమాజ సేవలో ముందుండాలని సూచించారు. రైతుల సమస్యలు, గ్రామాభివృద్ధి, సామాజిక ఐక్యత వంటి అంశాలపై కూడా చర్చించారు.ఈ వేడుకల సందర్భంగా భక్తులకు మరియు పాల్గొన్న వారికి ప్రసాదం పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. గ్రామ ప్రజలు ఐక్యంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు మల్లేష్ సర్పంచ్ చిందం మల్లేష్ ఉప సర్పంచ్ సిద్ధం స్వామి వార్డ్ సభ్యులు ప్రణీత్ కురుమ పెద్ద మనుషులు మహేష్ మహిపాల్ పార్స మహిపాల్ ఎస్ పి మహిపాల్ శేఖర్ నర్సింలు భూమయ్య బాలమల్లు కర్మ కులస్తులు నాయకులు, కురుమ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు గ్రామంలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా, పోరాట స్ఫూర్తిని మరింత బలపరిచాయి. మొత్తం కార్యక్రమం ఘనంగా, గౌరవప్రదంగా ముగిసింది.

## మేడిపల్లిలో రూ.10 లక్షల సిసి రోడ్డు పనులకు శ్రీకారం

**గాంధారి, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని మేడిపల్లి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషితో రూ.10 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిట్ల రోజా సుధాకర్, ఉప సర్పంచ్ బస్సి చందా, వార్డ్ సభ్యులు, మాజీ సర్పంచ్ మల్లెబోయిన నారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యండి అక్బర్, బస్సి పోతన్న, పిట్ల తిరుపతి, శబాద్దీన్, బిచ్చనాయక్, రాజగౌడ్, నరగౌడ్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు తిరుపతి పటేల్, పిట్ల నర్సింలు, పొట్కూరి సాయిలు, గూడెం శంకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సిసి రోడ్డు నిర్మాణంతో గ్రామంలో రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు



## ఉచిత గాలికుంటు టీకాల నియంత్రణ

**-275 పశువులకు వ్యాక్సిన్ విజయవంతం**

**-జాతీయ పశు వ్యాధి నియంత్రణ యాప్ లో పాడి రైతుల నమోదు**

**-8 వ దశ కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్**



**సదాశివనగర్, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి)**

జాతీయ పశువ్యాధి నియంత్రణలో భాగంగా ఫుడ్ అండ్ మౌత్ వాక్సినేషన్ కార్యక్రమాన్ని శుక్రవారం లింగంపల్లి గ్రామం లో నిర్వహించారు. మండలపశు వైద్యాధికారి డాక్టర్ రాంప్రసాద్. సర్పంచ్ టెక్రియల్ లావణ్య-రమేష్. ఉప సర్పంచ్ ఎడ్ల గంగారం. డైరీ ప్రెసిడెంట్ చిన్న వీర కిషన్ రావు. 8 వ దశ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ ఫుడ్ అండ్ మౌత్ వ్యాధులు పశువుల లో వేగంగా వ్యాపించే వైరల్ వ్యాధి అని దీనివలన పాలు తగ్గడం పెరుగుదల తగ్గడం వంటి సమస్యలు రావడం వలన రైతులకు భారీ ఆర్థిక నష్టం కలుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో సుమారు 275 పశువులకు టీకాలు వేయడం జరిగింది టీకాలు వేసిన ప్రతి పశువు వివరాలు భారత్ పశుదాం యాప్ ద్వారా నమోదు చేయడం జరిగింది అలాగే పశువుల యజమానులు రిజిస్టర్ మొబైల్ నెంబర్లకు ఓటీపీ పంపించి ధృవీకరణ ప్రక్రియ పూర్తి చేయడం తద్వారా డేటా నమోదు పారదర్శకంగా నిర్వహించబడింది అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ఎల్ ఎస్ ఏ అహల్య. గోపాల మిత్రులు కాశిరెడ్డి. రాజేశ్వర్. మురళి. పాడి రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు మెంబర్ చొరవతో జాతరలో ఎడ్ల బండ్ల ఊరేగింపు: రాహుల్



**బాన్సువాడ ఆర్ 5సి ఎప్రిల్ 3ప్రజా జ్యోతి**

సొంత డబ్బులతో రెండు ఎడ్ల బండ్ల ఊరేగింపు వార్డు సభ్యునికి పలువురి అభినందించారు గ్రామాల్లో ఒకప్పుడు ఎడ్లబండ్ల జాతర అంటేనే ఎంతో సందడిగా నిండు జాతరగా సాగేది. కానీ నేడు రాను రాను ప్రతి ఏడు ఎడ్ల పండ్ల జాతర కనుమరుగయ్యేలా పరిస్థితి నెలకొంది.. శుక్రవారం కామారెడ్డి జిల్లా బీర్కూరు మండలం కేంద్రంలో గజ్జలమ్మ జాతరలో భాగంగా ఎడ్లబండ్ల జాతర నిర్వహించారు. గ్రామంలో ఒకప్పుడు పెద్ద ఎత్తున ఎడ్లబండ్ల జాతర జరగగా నేడు నాలుగు ఎడ్ల బండ్ల కే పరిమితమయ్యాయి. దీంతో బీర్కూర్ లోని ఐదవ వార్డు కు చెందిన వార్డు సభ్యులు మేకల రాహుల్ తన సొంత ఖర్చులతో మరో రెండు ఎడ్ల బండ్లను తయారు చేయించి జాతరకు తీసుకువచ్చారు. దీంతో పలువురు రాహుల్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సర్పంచ్ ధర్మ తేజ,ఉప సర్పంచ్ పరమేష్ పంతుల్, యమ రాములు,గ్రామ పెద్దలు ,ప్రజలు పాల్గొన్నారు.



# సిఎస్ఐ చర్చ్‌లో గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్థనలు

**మెండోరా: ఫిబ్రవరి/ 03 (ప్రజా జ్యోతి)**

మెండోర మండలంలోని దూదిగం గ్రామంలోని సిఎస్ఐ చర్చ్‌లో గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్రైస్తవ భక్తులు భారీ సంఖ్యలో హాజరై ప్రార్థనలు చేశారు. ఈ ప్రార్థనలను స్థానిక చర్చి పాస్టరు రెవరెండ్ ఎం. ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యేసు క్రీస్తు సిలువపై పలికిన ఏడు మాటల ఆధ్యాత్మిక భావాన్ని పాస్టర్లు, సంఘ నాయకులు భక్తులకు వివరించారు.పాస్టర్లు మాట్లాడుతూ యేసు క్రీస్తు మానవాళి రక్షణ కోసం సిలువపై తన ప్రాణాలను అర్పించిన త్యాగాన్ని గుర్తుచేశారు. ప్రేమ, క్షమ, త్యాగం వంటి విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని సూచించారు.ప్రార్థనల అనంతరం భక్తులు నిశ్శబ్ద ధ్యానం చేసి యేసు క్రీస్తు త్యాగాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్లు, సంఘ నాయకులు, క్రైస్తవ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి జన సందడి

## ప్రజావాణిలో సమస్యలకు పరిష్కార హామీ

**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 3 (ప్రజా జ్యోతి )**

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ప్రజావాణి కార్యక్రమం శుక్రవారం ఉత్సాహంగా కొనసాగింది. నియోజకవర్గ శాసనసభ్యులు డా. ఆర్. భూపతి రెడ్డి నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం జనాలతో కిటకిటలాడుతూ సందడిగా మారింది.డిచ్‌పల్లి, ధర్పల్లి, ఇందల్వాయి, సిరికొండ, మోపాల్ మండలాలకు చెందిన ప్రజలు తమ గ్రామాల్లో ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి ఒక్కరి సమస్యను ఓర్పుతో ఆలకించిన ఎమ్మెల్యే, సంబంధిత అధికారులతో వెంటనే ఫోన్‌లో మాట్లాడి పరిష్కారానికి చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా సీసీ రోడ్లు, మంచినీటి సరఫరా, విద్యుత్ సమస్యలు వంటి పలు ప్రాధాన్య అంశాలను ప్రజలు ప్రస్తావించగా, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.పెద్ద ఎత్తున ప్రజలు



తరలిరావడంతో క్యాంపు కార్యాలయం ఉత్సాహభరిత వాతావరణంలో కళకళలాడింది. ప్రజావాణి ద్వారా తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే నమ్మకం ప్రజల్లో మరింత బలపడింది.

# నిరుపేదలకు సీఎం సహాయనిధి కొండంత అండ

## – ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 3 (ప్రజాజ్యోతి)**

అత్యవసర పరిస్థితుల్లో నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పేర్కొన్నారు.నిజామాబాద్ రూరల్ మండలం మల్లారం గ్రామానికి చెందిన పాముల లలిత అనారోగ్య సమస్యలతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆమెకు శస్త్ర చికిత్స కోసం సుమారు రూ.5 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు సూచించిన నేపథ్యంలో, బాధిత కుటుంబానికి ఆర్థిక భారం తగ్గించేలా ఎమ్మెల్యే స్పందించారు.ఈ క్రమంలో రూ.5 లక్షల విలువైన ఎల్.ఓ.సి లేఖను శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సహాయం ద్వారా అవసరమైన వైద్యం అందుబాటులోకి రావడంతో కుటుంబ సభ్యులు ఉపశమనం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు ప్రత్యేక



కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయ పథకాలను అర్హులందరూ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

# తాళం వేసిన ఇంట్లో దొంగతనం

## ఎస్ఐ పి. రాజశేఖర్

**రామారెడ్డి ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని మద్దికుంట గ్రామంలో ఓరుగంటి రాజు (40) వృత్తి ఆర్టిజిఎన్, ఉదయం తన విధులకు వెళ్ళగా వారి కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి ఉగ్రవై మైసమ్మ గుడికి వెళ్లి తిరిగి సాయంత్రం 6 గంటలకు ఇంటికి వచ్చి చూడగా ఇంటికి వేసిన తాళం లేదు, ఇంటి లోపలికి వెళ్లి చూడగా ఇంటి బీరువా లాకర్ పగలగొట్టి అందులో గల మూడున్నర తులాల బంగారం, వెండి 15 తులాలు, మరికొంత నగదు ఎవరో గుర్తుతెలియని దొంగలు దొంగతనం జరిగిందని ఇట్టి విషయంపై ఫిర్యాదు రాగా స్థానిక ఎస్సై పి.రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



# కీసరగుట్ట తాండ పంతులు మరణించడంతో ఆర్థిక సాయం అందజేసిన డాక్టర్ శశాంక్



**ధర్పల్లి :ఏప్రిల్/ 3 ( ప్రజా జ్యోతి)**

ధర్పల్లి మండలం కీసరగుట్ట తండా పూజారి మరణించడంతో రోడ్డున పడ్డ వారి కుటుంబానికి శశాంక్ హాస్పిటల్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ మోతిలాల్ 50 కిలోల బియ్యము,పప్పులు కూరగాయలు 2500/-ఆర్థిక సాయం అందించారుఆయన మాట్లాడుతూ లంబాడా ప్రజలు ఒకప్పుడు నిరుపేదలుగా ఉండే నేమో కానీ ఇప్పుడు నిరుపేదలుగా ఉండకూడదు అనీ ఇలాంటి సహాయాలు ఇంకెన్నో చేసుకుంటూ మా జాతిని అభివృద్ధి చేసుకుంటామని మాత్రం తప్పకుండా నిరుపేద ప్రతి కుటుంబానికి సహాయం అందిస్తానని ఆయన అన్నారు.ఈ సహాయం బాలు నాయక్ గుడి తాండ ద్వారా వారి కుటుంబానికి అందించారు

ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండలం గుడి తండా సర్పంచ్ బాలు నాయక్ శ్రీకాంత్ పరుశురాం తాండ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం కప్ బేస్‌బాల్‌లో నిజామాబాద్ బాలికల జట్టు విజయం

## – ఎమ్మెల్యే భూపతి రెడ్డి అభినందనలు



**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 3 (ప్రజాజ్యోతి)**

సీఎం కప్ రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీల్లో నిజామాబాద్ బాలికల జట్టు ప్రథమ స్థానం సాధించడం అభినందనీయమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి అన్నారు. గ్రామీణ స్థాయిలో క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ పోటీలు మంచి వేదికగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.ఇటీవల హైదరాబాద్ గచ్చిబౌలిలో జరిగిన ఫైనల్ పోటీల్లో నిజామాబాద్ జట్టు కెప్టెన్ ఇందు నేతృత్వంలో అద్భుత ప్రదర్శనతో రాష్ట్రంలోనే మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జట్టు కప్‌ను అందుకుంది.విజేత జట్టు శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా జట్టు కోచ్ అనికేత్, బేస్‌బాల్ జిల్లా కార్యదర్శి వినోద్, సాఫ్ట్‌బాల్ జిల్లా కార్యదర్శి గంగామోహన్‌లను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.భవిష్యత్తులో బాలికలను క్రీడల్లో మరింత ప్రోత్సహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని బాలికలకు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

